ప్రకాశం జిల్లా తేది:02.10.2024

జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పీ.ఎస్., గారు

మనమంతా ఆ మహాత్ముని ఆదర్శాలను అనుసరిస్తూ శాంతి, సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలి: జిల్లా ఎస్పీ గారు

భారత స్వాతంత్ర్యోద్యమంలో మహనీయుడు, అహింసావాది, జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ల సందర్భంగా బుధవారం ఒంగోలులోని గాంధీ రోడ్డు, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ఆ మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ లాంటి ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేలా కృషి చేశారని, ప్రపంచం చరిత్రలో మహోన్నత వ్యక్తిగా, భారత జాతిపితగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. బాపూజీ జీవితం, ఆయన ఆదర్శాలు సత్యం, అహింస, ధర్మ మార్గాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, మహాత్ముని బోధనలు, ఆదర్శాలు, జీవిత విలువలను అనుసరిస్తూ శాంతి, సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని, ఆయన కలలు కన్న దేశాన్ని రూపొందించడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

భారతదేశానికి రెండో ప్రధానమంత్రి, భారతరత్న పొందిన లాల్ బహదూర్ శాస్త్రి గారు, భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారని, దేశ ఐక్యతను చాటిన మహనీయుడు, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో ప్రజలలో చైతన్యం నింపిన వ్యక్తిని, నిరంతరం ప్రజల కోసం కష్టపడి, పేదవాళ్ల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యస్.వి.శ్రీధర్ రావు, కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.











